17. హల్లోహాలము. అల్లకల్లోలము. (పుట 316)

హల్లోహాలంబుగా నట్టహాసంబు

(ఈ శబ్దమునుగూర్చి నేనురచించిన భాషాపరిశోధన ప్రయోగవిశేషములు. అనుగ్రంథము చూడఁదగును)

18. అవివేకపడు – అజ్ఞానము కలిగి (పుట 32?)

19. క్రమియించుట – గడచుట (పుట 471)

20. హనుమచ్ఛబ్దమునకు హనూమంతుఁడు అని రూపాంతరము నుడివినయట్ల హనూమంతుచేత (పుట 478)

జాతీయములు

1. ఆహిరిఁబాడిన యమవుగా నేడ్చె. (పుట 358)

చూడుఁడు" రాజీవానన యేడ్చె ..కాంభోజి మేళవించి కారవ సుధాపూరంబు తోరంబుగాన్." వసు

2. చేతగాదనివాని చెవి మీలిపెట్ట ప్రోతు మే. (పుట 523)

3. సామజోత్తిమము దీర్చఁగనై నపనిక (పుట 524)

నోములుపూని పొందునె కార్యసిద్ధి" చూడుఁడు. సామజము చెఱకు మీసిన దోమలుపదివేలు చేరి తోమంగలవా? అడిదము సూరకవి చాటువు.

4. తద్దినములు పెట్టుట (పుట 87)

దైతేయులిద్దఱు తమపితరులకు తద్దినమ్ములు పెట్టుతలంపు

5 విడెములందుక రాజులు వెడలుట. వీరతాంబూలములు పుచ్చుకొని యుద్ధమునకు వెడలుట. (పుట 72)

6 గడితాణెము – తాణెము సలాము చేయుట.

గుజ్జరికేడము మున్నగు విజయనగర రాజ్య పారిభాషికములు.

నొసఁగి యర్ఘ్యాసనం - బునిచిన దాన
వసియించి ధాత యా - వాల్మీకిఁజూచి
యుచితస్థలమునఁగూ - ర్చుండనేమింప
విచలితాత్మకుఁడౌచు - విన్నఁబోవుచును
పాపాత్మునిశపింపఁ - బరుషోక్తి శ్లోక
రూపమైయునికి యా - క్రోశించిక్రౌంచి
విలపంబులకు బోయ - వ్రేటునక్రౌంచ
మిలఁగూలె నన్యాయ - మిటులనివగచి
వగనున్నమునిఁజూచి - వనజసంభవుఁడు
నగుమోముతోడ నా - నతియిచ్చెనపుడు
ఏలయ్యమునినాథ! - యీశాపవాక్య
మూలమై వాణి నీ - ముఖముననిల్చె
చింతిల్లనేఁటికి - శ్రీరాముచరిత
మంతయునీవు కా - వ్యముగా రచింపు
నారదుం డేతీరు - న వచించె నీకు
నారీతిఁ జేయు రా - మాయణరచన
తెలిసియుఁదెలియని - దేవాదిదేవు
లలితచారిత్రలీ - లాస్వరూపగుణులు
రావణాసురముఖ్య - రాక్షసకృత్య
భావముల్ సీతాప్ర - భావచర్యలును
నెఱుఁగనివెల్ల నీ - హృదయంబులోన
నెఱుఁగంగనగు నీకు - నెద్దితోఁచినను
సత్యమై యాగమ - చయముచందమున
నిత్యమై నీవాణి - నిలుచునెల్లపుడు
నమ్మనోహరకావ్య - మద్రుములు నదులు

పచ్చళ్లపెరుగును - పాలుతేనియలు
నిచ్చలుగా భుజి - యించి యాజకులు
సవనావసరముల - శాస్త్రప్రసంగ
నివహముల్ గెలుచుపూ - నికలవాదింప
నాగమనిధులుప - డంగపారీణు
లాగమాంతార్థజ్ఞు - లైనఋత్విజులు
నుచితాసనంబుల - నుండి యయ్యాగ
మచలితక్రమముతో - నాచరింపంగ
యిరువదియొకమూర - లెనిమిదిమూల
లిరుగేలుపోఁకఁజో - ట్టిచ్చుమందములుఁ
గలిగిబిల్వములాఱు - ఖదిరంబులాఱు
ముదురుమోదువ్రులాఱు - మొదలింటిదొకటి
దేవదారువొకండు - తీర్చినవిఱుగు
చేవమ్రానొకటికై - చేసి యూపములు
నాటించియూపంబు - నకునొక్కనూత్న
సాటిగానన్నింట - సరవిగాఁజుట్టి
అమరసత్తర్షుల - నాకాశమట్లు
సమయూపముల యాగ - శాలశోభిల్లి
తగుయాగమునకుఁ ద - త్తత్ దైవతాక
ముగయాగపశువులు - మున్నారమర్చి
పక్షులుగ్రూరస - ర్పంబులమీఁద
సీక్షింపనెడమీఁక - యిటుకలువఱచి
గారుడచయనంబు - గానేర్పరించి
వేరుపడగనశ్వ - విశసనవేళ
జలచరంబుల నెల్ల - సవరించితెచ్చి

మీరామునంపించు - మీ యనిపలుక
ధర్మార్థకామహి - తంబులౌ పరమ
ధార్మికుండైనయా - తపసిపల్కులకు
శోకంబుభయమును - సోఁక నేమియును
వాకొనలేక భా - వముపల్లటిల్ల
మ్రానురీతి ముహూర్త - మాత్రంబునిలచి
మేనువడంకయే - మియుఁ దెల్పఁగాక
ఊరక తానుండి - యొకకొంతఁ దెలిసి
యీరెలుంగున నమ్ము - నీంద్రునకనియె.

—: విశ్వామిత్రునివెంట రాముని బంపుటకు
దశరథుఁడు చింతిల్లుట :—

''యేమిపల్కెదు? బది - యేనేండ్లవాఁడు
రామచంద్రుండు సా - రసవిలోచనుఁడు
యేజాడనంపుదు - యేఁజూచిచూచి
రాజధర్మములనే - రఁడు పోరొనర్ప
అక్షౌహిణీబలం - బతిశౌర్యసార
మక్షయంబదిగొల్వ - నరుదెంతునేను
నావారునేనుదా - నవులఁద్రుంపుదుము
పావనాత్మ! శరీర - పర్యంతమునకు
యాగంబునెఱవేర్తు - నప్పసిబిడ్డ
యాగడంబులుగాక - యనిసేయఁగలఁడె?
చిప్పకూఁకటులనా - శ్రీరామచంద్రు
నొప్పునే పట్టిదై - త్యులపాయఁద్రోయ
వివిధమాయోపాయ - విధులు రాక్షసులు

నీలీలఁ గ్రీడింప - నీతేజమోర్వఁ
జాలునే యీసర్వ - సచరాచరంబు
మానిమిత్తంబుగా - మానుము నీవు
మానిన యెడనతి - మాత్రరతంబు
లోకోపకారార్థ - లోలచిత్తమున
నీకార్యమునకు మీ - రియ్యకోవలయు.
తీరునే నీదివ్య - తేజంబుఁ దాల్ప
నేరికి భువనంబు - లెల్ల రక్షింపు
దంపతుల్ కామ తం - త్రంబు చాలించి
యింపుతో తపముల - కేఁగుఁడు మీరు''
అన ''నట్లు కాకని'' - హరుఁడాత్మతేజ
మొనర తేజము నందె - యునుపుదు నిపుడు
జారినయట్టి తే - జము దాల్పనొకరి
మీరేర్పరింపుఁ - డిమ్మేదిని నన్న
మేదినియేకాక - మిగిలినవార
లోదేవ! ధరియింప - నొక్కరున్నారె?
నిలుపు ముర్వ్వర'' నన్న - నీలకంధరుఁడు
వెలువరించిన విశ్వ - విశ్వంబునిండి
యతుల ప్రవాహమై - యద్రులు నదులు
క్షితియు నేకముగ ముం - చిన వేల్పులెల్ల
వనలుని ధరియింపు - మనిరి పావకుఁడు
తనశక్తిచేత రే - తము ధరియింప
నదికాఁకచే ముద్ద - యై మిన్నుమోచి
వదలక శ్వేతప - ర్వతము చందమునఁ
బావకాదిత్యప్ర - భారూఢి వెలుఁగ

మంచివాఁడునుఁబోలి - మఱుదల్లి యగుట
నిజముగా నడచువా - ని తెఱంగునోఁప
భుజియించువేళ మై - పూఁతలవేళ
జలకంబువేళ వ - స్త్రము లందువేళ
మెలఁగువేళల నిద్ర - మేకొనువేళ
నేమేమి వలయుఁ దా - నెటులుండవలయు
నేమి సేయుటయొప్పు - నెయ్యది వేఁడు
నన్నియు నొనగూర్చి - యరలేకసవతిఁ
గన్నబిడ్డఁడు తన్నుఁ - గాచుకయుండ
" మది తొమ్మనూటతొం - బదియేండ్లు చనియె
బదియేండ్లు వెలితి నా - పతివరంబునకుఁ
గొడుకు పుట్టిన నింద్రు - గుణవంతు నెట్లు
తొడఁ బడఁజంపింతు - దోసంబుగాదె ".
అనియింద్రు పరిచర్య - లాత్మలో మెచ్చి
కనికరంబున పూర్ణ - గర్భిణిపల్కె.
"వాసవ ! మీతండ్రి - వరమిచ్చినాఁడు
నాసుతుఁడొకరుఁ డు - న్నత బాహుబలుఁడు
జనియించు నిఁక దశ - సంవత్సరముల
నినువంటి యున్నవా - నికిఁ గల్గినాఁడు
యిరువురు నేకమై - యీజగత్రయిని
సరిలేని యట్టి భు - జాశౌర్యములను
ఎల్లలోకంబుల - నేలుండు కడుపు
చల్లగా మిముఁజూతు - సవతియు నేను
నీ యంతవాఁడగు - నినుఁగెల్వఁగలఁడు
నీయనుజుఁడు డాప - నీతోడఁదగడు.

"అల్ల జలాశయం - బరుత చూచితివె
చల్లనై యొకపర్ణ - శాల చూపట్టె
అం దరుగుదమన్న" - నక్కుమారకులు
గొందఱు మునులతోఁ - గూడి కౌశికుఁడు
తారును వసియించు - తరి జనకుండు
చారుల వలన వి - శ్వామిత్రు రాక
నెఱిఁగి యప్పుడె పురో - హితు శతానందు
నెఱిగించి యతనితోఁ - నేఁగ నచ్చటికి
అప్పుడు ఋత్విక్కు - లా గాధితనయు
నొప్పుగా జనక ని - యోగంబుచేత
పూజించు పూజలఁ - బొదలి యజ్జనక
భూజాని సంప్రశ్న - ముల నాదరించి
అతఁడొసఁగిన కన - కాసనాగ్రమున
హితమతి వసియింప - నెల్లవారలును
ఉచితాసనంబుల - నుండ నవ్విభుఁడు
సుచరిత్రు నమ్మునిఁ - జూచియినిట్లనియె.
" ధన్యుండనైతి నా - తపము లీడేరె
మాన్యుండ నేఁజేయు - మఖము ఫలించె
నీ రాకచేత పు - నీతుండనైతి
నారయ నేనె కృ - తార్థుండ జగతి
తీరును పదిరెండు - దినముల కింక
ప్రారంభ మొనరించు - నాత్మీయమఖము
వచ్చినవారు స - ర్వము నెరవేర్చి
విచ్చేయుఁ డిదియె నా - విన్నపంబ"నుచు

"పచ్చిమాలవు నీవు - పాపాత్మ ! యోరి
గురుశాపహతుఁడవు - కొంకక యేరీతి
నరుదెంచినావు నా - యాస్థానమునకు ? "
ననుచు మోదించి పో - మ్మనిపించు నింద్రు
కినుకకోర్వక తల - క్రిందుగా నతఁడు
మొఱవెట్టుచును మెర - ములు వింతవింత
తిరుపులు దిరుగుచు - " దిక్కుగావయ్య
నమ్మితిఁ గౌశిక ! నాకుఁ - జేయిచ్చి
యిమ్మహిఁబడనీక - యెత్తుకోవయ్య "
అన మొఱయాలించి - " యట నిల్వు నిలువు
జననాథ ! పడవు వి - చారమేమిటికి ?"
అన దక్షిణాశ న - య్యాకాశవీథి
జననాయకుని నిల్పి - స్వర్గంబు బదులు
స్వర్గంబు సురలు న - క్షత్రరాసులును
భార్గవగురు బుధ - భౌమార్కముఖులు
సరసిజాసనుఁడెట్టి - జాడసృష్టించె
సరిసృష్టిగా వేరె - జతయేఱుపరచి
కల్పించి యింద్రునొ - క్కని తనమహిమఁ
గల్పింతు నేనట్లు - గాదె నీమహికి
లేకుండఁజేతు నీ - లేఖవల్లభుని
కాకున్న నను నెఱుం - గరు వేల్పులనుచుఁ
దలఁపుచో దివిజు లు - త్తమ ఋషీశ్వరులు
కలఁగుచువచ్చి యా - కౌశికుఁజూచి
గురుశాపదగ్ధుఁడీ - క్షోణివిభుండు
సురలోకమున నున్నఁ - జూతురె నీవు

ధీరవై ఖరినని - తెలిపె మౌనులకు
దక్షిణంబున కేఁగి - తపము గొన్నాళ్లు
దీక్షగావించి గా - ధేయుండు వెనక
పడుమర పుష్కర - ప్రాంతంబునందు
తడవుగా నత్యుగ్ర - తపముఁగావింప
నాకాలమున నయో - ధ్యానాయకుండు
శ్రీకరుండగు నంబ - రీషుఁడన్ రాజు
సవనంబు సేయుచో - శతమన్యుఁ డలిగి
సవనాశ్వమునుఁ గొంచు - జనియె వంచనను
సేయించు ఋత్విజుల్ - చింతలనొంది
యీ యాగపశువు వో - యిన యట్టికతన
నీదుర్ణయమ్ము గ - న్పించ నెల్లరకు
కాదు దీనికి శాంతిఁ - గావింపకున్న
పశురక్షకుఁడుగాని - పార్థివోత్తముని
విశద దోషంబులు - వెంటాడి చెఱచు
నిందుకు నరపశు - విపుడు దెప్పింపు
మందుచేఁ దీఱునీ - మఘము లన్నియును
నన నంబరీష మ - హారాజు భీతి
గనకరథం బెక్కి - కదలి దేశములు
పుణ్యాశ్రమంబులుఁ - బురములు వనులు
పుణ్యభూములు రయం - బున వెదకుచును
భృగుతుంగమను గిరి - బిడ్డలతోడ
మగువతో వసియించు - మౌని ఋచీకుఁ
గని యంజలి యొనర్చి - కలనేమమడిగి
తనరాక వివరించి - ధరణీశుఁడనియె.

"ఏనూరువేలావు - లిచ్చెద నీకు
సూనులందొకని ని - చ్చుటగల్గెనేని
దేశంబులెల్లనుఁ - దిరిగితి పశువు
నాశించి యొసగూడ - దయ్యె నెయ్యెడను
నొకచిన్నవాని ని - యొసఁగదే వెలకు?
నకలంకమతి" యన్న - నమ్మౌని పల్కె
"నేపెద్దటికమైన - నియ్యంగఁజాల
నాపెద్దసుతుని మా - నవనాథ! నీకు
అనిన నాయన యింతి - నట్లనె యడుగ
ననియె నక్కోమలి - యంబరీషునకు
యీఁబోలిన కుమారు - నిచ్చు నమ్మౌని
నేఁబిన్నకొడుకుని - నీఁజాలననియె.
కోరికతో పెద్ద - కొడుకుల మీఁద
కూరిమి తండ్రుల - కునుఁ గల్గియుండు.
ధారుణిఁగడగొట్టు - తనయుల మీఁద
కూరిమి తల్లుల - కునుఁ గల్గియుండు
అటుగాన తలిదండ్రు - లాడినమాట
లటువిని మధ్యస్తుఁ - డైన బాలకుఁడు
వంతుకురాక యె - వ్వరి వాఁడుగాక
యెంతయు నడుమంత్ర - మేలయ్యె ననుచు
నపుడు శునశ్శేపుఁ - డనునట్టివాఁడు
నృపతిఁ గన్గొని చాల - నెగులుతోఁబల్కె.
"నన్నునిచ్చిరి నీకు - నాతలిదండ్రు
లిన్నియూరక - నేల? యే వెంటవత్తు
పశువుగాఁగొని పొమ్ము - పలికినయట్టి

విమలసత్త్వము దాన - వెలివిరియంగఁ
జాతముగాని తీ - సుక యెక్కువెట్టు
మీఁతరి నపుడు ని - న్నెఱిఁగినమీఁద
నెలమి నాచేతివి - ల్లెత్తినవెనుక
తలపడి ద్వంద్వయు - ద్ధంబు సేయుదము
వెఱచితివేని నా - విడిచి నాతోడ
నెఱిఁగింపు కాతు ని - న్నిది నిశ్చయంబు
కాకున్న నాతోడ - కలనికి రమ్ముఁ
లేకున్నఁబోనీఁడు - లే భార్గవుండు"
అనుమాటలకు చాల - నవశుఁడై చేరి
వినయంబుతో మహీ - విభుఁడిట్టులనియె.
"ఓయయ్య! నేనునా - యొజ్జయుఁగూడి
నీయడుగులకు పూ - నిక నర్చలొసఁగ
నవియేల కైకొన - వాగ్రహంబేల ?
భువి క్షత్రధర్మంబుఁ - బోకడవెట్టి
శాంతుండవై మౌని - చర్యల నుండు
నింతటి పుణ్యుని - కీయల్కదగునె ?
కారుణ్యనిధివి భా - ర్గవంశజలధి
నీరజారాతివి - నీవు నాసుతుల
రక్షింపఁదగుఁగాక - రాముని గాక
పక్షుమాడుని నిట్లు - వలుకంగఁదగునె ?
వాసవముఖ్య ది - వ్యశ్రేణి వినఁగఁ
జేసినట్టి ప్రతిజ్ఞ - చెల్లించుకొనక
జయరమాశయ కుశే - శయమున లోక
భయదమా రా దిండి - పరశువుఁదాల్చి

